## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో మమతాభాయి

**శామీర్‌పేట, ఏప్రిల్ 19 :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని ఎంపీడీవో మమతాభాయి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఇందిరమ్మ కమి సభ్యులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో లబ్ధిదారులగా అర్హులైన నిరుపేదలను గుర్తించే ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వినుత్నరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధే లక్ష్యం



కాలనీవాసులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ ప్రభుదాస్

**మల్లాపూర్, ఏప్రిల్ 19:** మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీల్లో సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ ప్రభుదాస్ అన్నారు. శనివారం ఆయన సమస్యలపై డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, డ్రైనేజీ, తాగునీటిసరఫరా, ఇతరత్రా సమస్యలపై పర్యటించి కాలనీవాసులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యకుడు వాసుచారి, నరేష్, అరుణ్, శ్రీకాంత్ గౌడ్, రవి, శంకర్ గౌడ్,కాలనీవాసులు పాల్గొన్నారు.


## మహిళ మృతదేహం లభ్యం



మహిళ మృతదేహం

**మేడ్చల్, ఏప్రిల్ 19:** మేడ్చల్ పట్టణంలో ఓ గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. మేడ్చల్ చెక్‌పోస్ట్ నుంచి శామీర్‌పేట్ వెళ్లే రోడ్డు కల్వర్టు వద్ద గుర్తు తెలియని ఓ మహిళ మృతదేహం ఉందని స్థానికుల సమాచారంతో మేడ్చల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతి చెందిన మహిళా సుమారు 35 నుంచి 40 సంవత్సరాలు ఉంటుందని, మహిళ వడదెబ్బతో నా లేదా మరే ఇతర కారణాలతో మృతి చెంది ఉంటుందనే కోణంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఇందిరమ్మ కమిటీల సమావేశం రసాభాస



ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీనగర్‌లో జరిగిన సమావేశంలో కమిషనర్‌ను నిలదీస్తూ గందరగోళం సృష్టిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 19:** ఇందిరమ్మ కమిటీల సమావేశంలో బీఆర్ఎస్ కౌన్సిలర్ల ప్రమేయం ఉండొద్దని, కాంగ్రెస్ నాయకులకు సమాచారం లేకుండా సమావేశం ఎలా నిర్వహిస్తున్నావని మున్సిపల్ కమిషనర్ ను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యాలు యాదవ్‌తో పాటు పలువురు నాయకులు నిలదీసి గందరగోళం సృష్టించటంతో సమావేశం రసాభాసగా మారింది. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఇందిరమ్మ కమిటీల సమావేశం మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. సమావేశంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతున్నసమయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యాలు యాదవ్, నాయకులు ముల్లిజంగయ్య యాదవ్, వెంకటనారాయణ అక్కడికి చేరుకుని గందరగోళం సృష్టించారు. సమావేశంలో ఉన్న మాజీ బీఆర్ఎస్ కౌన్సిల్లర్లను చూసి ఆగ్రహానికి గురయ్యారు. పదవి పోయిన తర్వాత ఎందుకు పిలిచారు అంటు కమిషనర్‌ను నిలదీశారు. పదవిలో ఉన్నప్పుడు మాత్రమే కమిటీ చైర్మన్ ఇప్పుడు కాంగ్రెస్ నాయకులకే చైర్మన్ పదవి ఉండాలని డిమాండ్ చేశారు. దీంతో బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. ఇందిరమ్మ కమిటీల్లో గతంలో ఉన్న బీఆర్ఎస్ కౌన్సిలర్లను వెంటనే తొలగించి కాంగ్రెస్ నాయకులను నియమించాలని డిమాండ్ చేస్తూ గందరగోళం సృష్టించారు. కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలకు సమాచారం లేకుం డా ఇందిరమ్మ కమిటీల సమావేశం ఎలా నిర్వహిస్తారని నిలదీశారు.సమావేశం జరగకుండా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమావేశాన్ని అడ్డుకోవడంతో సమావేశాన్ని రద్దు చేశారు.బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ల ప్రతిపాదనను పరిగణలోకి తీసుకోవద్దని తాము చెప్పి న వారికే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారుల ఎంపిక కాకుండానే సమావేశం రద్దు కావడంతో ప్రజలు అసహనానికి గురయ్యారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావని, మాజీ కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, రమాదేవి, ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ బన్నాల

**ఉప్పల్, ఏప్రిల్ 19:** బీరప్ప గడ్డ బొమ్మల బస్తీలో నల్లపోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి శనివారం కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారంగా ఆలయ పునర్నిర్మాణం చేపట్టి, మాట నిలబెట్టుకుంటాన్నారు. కార్యక్రమంలో అర్చకులు కన్నయ్య పంతులు, ఉప్పల్ గ్రామ పుర ప్రముఖులు బొమ్మల శ్రీరాములు, సుధాకర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్, శ్రీనివాస్ యాదవ్, బింగి శ్రీనివాస్, రామాంజనేయులు, శీను, బస్తీ మహిళలు పాల్గొన్నారు.

## జాతీయ కబడ్డీ క్రీడాకారుడు మృతి

**మల్లాపూర్, ఏప్రిల్ 19:** ఉప్పల్ నియోజకవర్గం ఓల్డ్ మల్లాపూర్‌కు చెందిన జాతీయ కబడ్డీ క్రీడాకారుడు దుబ్బకుల కుమార్ గౌడ్(73) అస్వస్థతో శుక్రవారం మృతి చెందాడు.శాంతి యూత్ క్లబ్ కబడ్డీ క్రీడాకారునిగా రంగారెడ్డి రెడ్డి జిల్లాకు, హైదరాబాద్, రాష్ట్ర జట్టులో సభ్యునిగా 1975 లో బీహార్ జంషెడ్పూర్ లో జరిగిన జాతీయ జూనియర్ స్థాయి కబడ్డీ పోటీలో పాల్గొన్నారు. కబడ్డీ కోటలో ECIL కంపెనీలో ఉద్యోగం పొందారు. ఆయన మృతితో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. శాంతి యూత్ క్లబ్ క్రియాశీల సభ్యునిగా వివిధ క్రీడా, వివిధ సాంఘిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

**చర్లపల్లి, ఏప్రిల్ 19:** నిరుద్యోగ యువతీయువకులకు టెక్ మహీంద్రా ఫౌండేషన్, ఈసీఐఎల్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ, ఉద్యోగ అవకాశాలకు దరఖాస్తులు చేసుకోవాలని సంస్థ ప్రతినిధి నాగరాజు పేర్కొన్నారు. శనివారం కుషాయిగూడలో ఆయన మాట్లాడుతూ ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు నాలుగు నెలల పాటు ఉంటుందని, ఎంఎస్ ఆఫీస్, ఇంటర్నెట్ కాన్సెప్ట్స్, కమ్యూనికేట్ ఇంగ్లిష్, ఇంగ్లిష్ టైపింగ్, సాఫ్ట్‌స్కిల్స్, ట్యాలీ, ఇంటర్వ్యూ స్కిల్స్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నామని ఆయన తెలిపారు. 18నుంచి 27సంవత్సరాలు కలిగి ఇంటర్, డిగ్రీ పాస్, ఫెయిల్ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు ఈసీఐఎల్‌లోని టెక్ మహీంద్రాఫౌండేషన్ కార్యాలయం, ఫోన్ నంబర్లు 9100056583, 8885512037లో సంప్రదించాలని ఆయన కోరారు.

## ఏకశిలానగర్ ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ చెల్లింపునకు అనుమతివ్వాలి



కమిషనర్‌ను కలిసిన అనంతరం మాట్లాడుతున్న ఏకశిలానగర్ బాధితులు.

**పోచారం,ఏప్రిల్19:** పోచారం మున్సిపాలిటీ చౌదరిగూడ పరిధిలోని ఏకశిలానగర్ ప్లాట్లకు ఎల్ ఆర్ ఎస్ చెల్లించేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కాలనీవాసులు శనివారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్‌ను కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు శివారెడ్డి ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. సర్వే నంబర్ 739 నుంచి 749 వరకు గల ప్లాట్లకు అధికారులు ఎల్ఆర్ఎస్‌కు అనుమతి ఇవ్వడం లేదని దీంతో గత కొన్ని రోజులుగా నిర్మాణాలు చేసుకోకుండా తామంతా నష్టపోతు న్నామని కమిషనర్‌కు ప్లాట్ యజమానులు తెలియజేశారు. కొంత మంది కావాలని కొన్ని సర్వే నంబర్ల వరకు గల ప్లాట్లు తమవంటూ కోర్టుకెళ్ళారని దీంతో మిగతా సర్వే నంబర్లలోని ప్లాట్ల నిర్మాణానికి ఎల్ఆర్ ను నిలిపివేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో చిన్న, మధ్య తరగతి కుటుంబాల ప్లాట్ యజమానులము తీవ్రంగా నష్టపోతున్నామని తెలిపారు. జిల్లా అధికారులు, ప్రభుత్వం ఆలోచించి ఏకశిలానగర్‌కు ఎల్ఆర్ఎస్ అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## ఏసుక్రీస్తు ప్రేమ సందేశం ఆచరణీయం



అల్వాల్ సర్కిల్‌లోని కౌకూర్‌లో రన్ ఫర్ జీసస్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



నేరేడ్‌మెట్: రన్ ఫర్ జీసస్‌లో పాల్గొన్న క్రైస్తవులు

**మల్కాజిగిరి, ఏప్రిల్ 19:** ఏసుక్రీస్తు ప్రేమ సందేశం ఆచరణీయమని ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం అల్వాల్ సర్కిల్ సుభాష్‌నగర్, కౌకూర్‌లలో రన్‌ఫర్ జీసస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో లియోనార్డ్, నవీన్ చీటియా, అనిల్ కిశోర్, లక్ష్మణ్ యాదవ్, సాలొమన్, మైకేల్, అరుణ్, సోమశేఖర్, ఆనంద్, దినకర్, పాల్గొన్నారు.

**నేరేడ్‌మెట్:** నేరేడ్‌మెట్, సఫిల్‌గూడలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని క్రైస్తవులు నిర్వహించారు. కార్యక్రమంలో నేషనల్ క్రిస్టియన్ మైనార్టీ లీడర్ సంజీవరావు, ఫాస్టర్ జాన్ పాల్ , సీజీఎం మినిస్ట్రీ చర్చి ఫాస్టర్ బెన్‌హుర్ , ఫాస్టర్ సత్యం, దాస్, సంజీవ్, రాము, యోన, క్రాంతి, కార్తీక్, పవన్, సుదర్శన్ బాబు, పాల్గొన్నారు.

**ఉప్పల్:** గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పర్వదినాలను పురస్కరించుకొని, ఉప్పల్‌లోని అన్ని చర్చిల పాస్టర్లు ,క్రైస్తవ నాయకులు సమైక్యంగా సువార్త ర్యాలీ రన్ ఫర్ జీసస్‌ను నిర్వహించారు. ఈ ర్యాలీలోఆరాధన టీవీ పాల్ దేవప్రియం పుల్లా , చైర్మన్ గోన పిలిప్, సెక్రెటరీ అగ్రిప్ప రాజు, ప్రెసిడెంట్ వసంత కుమార్, దండు యాకోబు, రమేష్ పాల్, యోహాను , బాషపాక కుమార్ , తేజోమయ, బిసికె దేవదానం, జెరూషలేం మత్తయ్య, రాకేశ్ జోస్పిన్ , ఏనోషు ,ఎబ్బెజ్ పాల్గొన్నారు.




## కాలనీ సమస్యలు పరిష్కరిస్తా



కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

**ఉప్పల్, ఏప్రిల్ 19 :** సావర్కర్‌నగర్‌లో నూతన సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సావర్కర్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శనివారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. అలాగే నాచారం చౌరస్తా పై ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాల డ్రైనేజీనీరు సావర్కర్‌నగర్‌కు వస్తున్నాయని ఈ సమస్య పరిష్కరించాలని కోరారు. కార్పొరేటర్ స్పందించి నెల లోపల పరిష్కరిస్తామని, సావర్కర్‌నగర్‌లో నూతన సీసీ రోడ్డు కూడా వేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, లక్ష్మారెడ్డి అర్జున్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈవో సేవలు మరువలేనివి



పదవి విరమణ చేసిన ఎంఈవో శశిధర్ దంపతులను సన్మానిస్తునన డీఈవో విజయకుమారి

**కీసర, ఏప్రిల్ 19:** మండలానికి పది సంవత్సరాలుగా ఎంఈఓగా శశిధర్ చేసిన సేవలు మరువలేనివని జిల్లా విద్యాధికారి విజయకుమారి అన్నారు.

దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధి చీర్యాల్ లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో శనివారం మండల విద్యాధికారి శశిధర్ పదవి విరమణ వీడ్కోల సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి డీఈవో ముఖ్య అతిథిగా హాజరయారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి, ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద్‌గౌడ్, టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, జిల్లాఅధికారులు, మండల విద్యాధికారులు, వివిధ సంఘాల జిల్లా మం డల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్ గ్రీన్ ఛాలెంజ్‌లో భాగంగా హరితసేన మహిళా విభాగం అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేశ్ ఆధ్వర్యంలో శనివారం కీసర ఉన్నత పాఠశాలో ఎంఈవో శశిధర్ మొక్క నాటారు.

## బ్యాడ్మింటన్ అంపైర్లు కావలెను

**నేరేడ్‌మెట్, ఏప్రిల్ 19:** తెలంగాణ రాష్ట్ర బ్యాడ్మింటన్‌అసోసియేషన్ నిర్వహించే రాష్ట్ర, జిల్లా, జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో అంపైరింగ్ బాధ్యతలు నిర్వహించేందుకు నూతన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నటు టెక్నికల్ అఫీషయల్స్ కమిటీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ సెక్రటరీ కారెడ్ల శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గచ్చిబౌలిలోని కొటక్ పుల్లెల గోపిచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఈనెల 26 తేదీ నుంచి 29 వరకు అర్హత పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. విద్యా అర్హతలు ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ ఉండాలని తెలిపారు. టోర్నమెంట్ బాధ్యతలు తీసుకున్నవారికి ఆరోజు ప్రకారం గౌరవ వేతం ఉంటుందని చెప్పారు. ఆసక్తి ఉన్న వారు ఈనెల 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం 9848015443 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోనిపీహెచ్డీ కోర్స్ వర్క్ (ప్రీ పీహెచ్డీ) పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీ పీహెచ్డీ రెగ్యులర్, బ్యాక్ లాగ్ పరీక్షలను ఈనెల 28 నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

## పరీక్షా ఫీజు స్వీకరణ

ఓయూ పరిధిలోని పోస్ట్ ఎమ్మెస్సీ డిప్లొ మా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మొదటి సెమిస్టర్ రెగ్యులర్, మొదటి, రెండో సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరీక్షా ఫీజును ఈనెల 25లోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు.

# పకడ్బందీగా భూభారతి చట్టం



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

### కేశవరం గ్రామంలో ప్రజలకు చట్టంపై కలెక్టర్ గౌతమ్ అవగాహన

**శామీర్‌పేట, ఏప్రిల్ 19:** కోర్టులకు వెళ్లకుండా రెవెన్యూ అధికారుల సమక్షంలోనే భూసమస్యలు పరిష్కారం అయ్యేలా భూభారతి చట్టాన్ని రూపొందించామని ఇది రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ గౌతమ్ అన్నారు. మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన 'భూభారతి చట్టం పై అవగాహన' సదస్సును కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూభారతి చట్టంలో తహసీల్దార్ స్థాయి నుంచి సీఎల్ఏ స్థాయి వరకు సమస్యలను పరిష్కరించే వెసులుబాటు కల్పించారన్నారు. భూ భారతి చట్టం ద్వారా భవిష్యత్తులో కూడా ఎలాంటి సమస్యలు రాకుండా ఉంటాయన్నారు. గ్రామ పరిపాలనాధికారి నియామకాలతో గ్రామ భూసమస్యలను తహసీల్దారు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. అంతే కాకుండా భూభారతిలో ప్రభుత్వం ఆధార్ కార్డు తరహాలో భవిష్యతులో శాటిలైట్ ఆధారంగా భూమికి సంబంధించి సర్వే చేసిన కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూదార్' తీసుకురాబోతుందని, తద్వారా చాలా పకడ్బందీగా మ్యాపింగ్ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ భూదార్ విజయవంతమైతే భవిష్యత్తు తరాలకు ఎలాంటి భూ ఆక్రమణ సమస్యలు ఉండబోవన్నారు. లక్ష్మాపూర్‌లోనే చాలా భూసమస్యలు ఉన్నాయని, భూ భారతి ద్వారా ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని కలెక్టర్‌అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఆర్డీవో ఉపేందర్‌రెడ్డి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, మూడుచింతలపల్లి తహసీల్దారు నర్సింహారెడ్డి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కురుమ విద్యార్థులకు ఏఐపై శిక్షణ



శిక్షణ ప్రారంభిస్తున్న ఐపీఎస్ రాహుల్ హెగ్డే

**ఉప్పల్, ఏప్రిల్ 19:**ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో ప్రారంభమైన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ శిక్షణ తరగతులను ఐపీఎస్ రాహుల్ హెగ్డే శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రపంచం మొత్తం కృత్రిమ మేథస్సుపైనే ఆధారపడి పనిచేస్తుందని చెప్పారు. కృత్రిమ మేథస్సును నేర్చుకొని దేశానికి ఉపయోగపడేలా సరికొత్త ఆవిష్కరణలు రూపొందించాలని సూచించారు. డిప్యూటీ కలెక్టర్ బుగ్గ జయమ్మ, జీహెచ్ఎంసీ స్పెషల్ గ్రేడ్ కమిషనర్ కూళ్ల రవికుమార్ మాట్లాడుతూ కృత్రిమ మేథస్సుని నేర్చుకొని వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించుకొని దుర్వినియోగ పరచొద్దని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు గొరిగే రమేశ్ కురుమ, మాజీ ఏజీపీ గొరిగే మల్లేశ్, కురుమ చిందం వెంకటేశ్ కురుమ, బర్ల కృష్ణ, సలహాదారులు గొరిగే ఐలయ్య కురుమ, జన్ని రఘు, ఎర్ర శ్రీనివాస్ కురుమ, రేవు కృష్ణయ్య, గొరిగే పెద్ద మల్లేశ్ కురుమ, బెల్లం గట్టయ్య కురుమ, కొండ్ర హనుమంతు కురుమ, బండారి హనుమంతు కురుమ, బండారి మంజుల కురుమ గొరిగే దేవేందర్ కురుమ కోషిక సత్యనారాయణ కురుమ నాయకులు, గొరిగే కృష్ణ కురుమ, గోపు సదానంద్ కురుమ, కొల్లు ఐలయ్య కురుమ బట్కీర్ బీరప్ప కురుమ, బచ్చ శివ కురుమ, గొరిగి సతీష్ పాల్గొన్నారు.

## ఎంఏ లాంగ్వేజెస్ ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ:ఓయూ పరిధిలోని ఎంఏ లాంగ్వేజెస్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల సెమిస్టర్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చె ప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేస్తాం




మల్కాజిగిరి డివిజన్ బీఆర్ఎస్ సమావేశంలో రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ కార్పొరేటర్ జగదీషగౌడ్

**మల్కాజిగిరి ఏప్రిల్ 17:** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేస్తామని మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ అన్నారు. శనివారం మల్కాజిగిరి డివిజన్ పార్టీ నాయకుల సమావేశంలో వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభపోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ మాట్లాడుతూ పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలి వచ్చి రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమానికి కృషి చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, నీలం సతీశ్, గణేశ్,బాబు పటేల్, జనార్దన్, శ్రీనివాస్, కోటేశ్, సుధాకర్,నవీన్,హరి కోటేశ్వర్, సంకురి సాయి, జ్ఞానేశ్, రజిని గౌడ్, వేణు యాదవ్, రవీందర్, పంజా శ్రీకాంత్, బంటి, శ్రీధర్ గౌడ్, కుమార్,లింగం, సత్యనారాయణ, సాయి, నవనీత, లావణ్య, రాజేశ్ గౌడ్, శ్రవణ్ యాదవ్, సురేశ్, విఠల్, ఉదయ్ బాబు,మధు గౌడ్, నక్క సూరి, రాజు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

**శామీర్ పేట, ఏప్రిల్ 19 :** ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి సూచించారు. తూముకుంటలో మేడ్చల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ రూల్స్ పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. విశ్వవిశ్వాని కాలేజ్ స్టూడెంట్స్, తూముకుంట, దేవరయంజాల్ నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ సిఐ శ్రీనాథ్, ఎస్ఐ దశరథ, ప్రజలు పాల్గొన్నారు.


## నేడు మాజీ మంత్రి హరీశ్‌రావు రాక

**పోచారం,ఏప్రిల్19:** పోచారం మున్సిపాలిటీ పోచారం గ్రామానికి ఈనెల 20న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు రానున్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయ ప్రారంభం,విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం లో హరీశ్‌రావు పాల్గొంటారని పోచారం బీఆర్ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తదితరులు పాల్గొంటారని అన్నారు. మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి కోరారు.

## బంద్ పాటించిన దస్తావేజులేఖరులు

**రామంతాపూర్,ఏప్రిల్19:** స్లాట్ బుకింగ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ డాక్యుమెంట్ రైటర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పలు ఎస్ఆర్ఓ కార్యాలయాల వద్ద దస్తావేజు లేఖరులు బంద్ పాటించారు.ఈ సందర్భంగా శనివారం ఉప్పల్‌సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం శనివారం వద్ద బంద్ పాటించారు. టీడీడబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యకులు జన్వాల్ శ్రీనివాస్ కుమార్, ఉపాధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రామకృష్ణ గౌడ్‌లు బంద్ కొనసాగుతున్న పలు ప్రాంతాలను సందర్శించి దస్తావేజు లేఖరులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ఉద్యోగాలు దొరక్క స్వయం ఉపాధిగా తాము డాక్యుమెంట్ ప్రిపరేషన్ సెంటర్లు నడుపుతూ జీవనం సాగిస్తుంటే అది ఓర్వలేని రాష్ట్ర ప్రభుత్వం ఈస్లాట్ బుకింగ్ విధానం ప్రవేశ పెట్టి తమ బతుకులు రోడ్డున పడేసేందుకు ప్రయత్నిస్తుందని వారు వాపోయారు. ఒకవేళ స్లాట్ బుకింగ్ విధానం అమలైతే పనులు లేక రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది బతుకులు రోడ్డున పడతాయన్నారు. ఇప్పటికైనా తమ సేవలను గుర్తించి తమకు లైసెన్స్‌ల ద్వారా గుర్తింపు ఇవ్వాలని వారు కోరారు. ఈ బంద్‌లో ఉప్పల్ సీనియర్ దస్తావేజు లేఖరులు నాయకులు రంగ నందీశ్వర్ గౌడ్, మొత్కూరి అరవింద్ శర్మ, పూజల ప్రభాకర్, జగదీశ్ లాల్, నాయిని శ్రీకాంత్ రెడ్డి, సుభాష్, సాయి,శేషు, బండారి కృష్ణ పాల్గొన్నారు.

## న్యాయమూర్తులకు సన్మానం




జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాలభాస్కర్‌రావును సన్మానిస్తున్న జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి

**చర్లపల్లి, ఏప్రిల్ 19:** మేడ్చల్, మల్కాజిగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాలభాస్కర్‌రావు, పోక్సో కోర్టు జడ్జి కిరణ్, రెండో అదనపు సీనియర్ సివిల్ జడ్జి మురళీమోహన్‌లను శనివారం ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేవూరి అమరేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాలా భాస్కర్‌రావు మాట్లాడుతూ కక్షిదారులకు మెరుగైన సేవలు అందించేందుకు న్యాయమూర్తులు, న్యాయవాదులు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాపిరెడ్డి, ఉపాధ్యక్షురాలు మాధవిలతో పాటు పెద్ద సంఖ్యలో న్యాయవాదులు, వివిధ కోర్టుల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.